అన్నదాత.. సాగుబాట


సూగూరులో వరినాట్లు వేస్తున్న కూలీలు


చిమనగుంటపల్లి గ్రామంలో ట్రాక్టర్‌తో నారు వేస్తున్న రైతులు

- జోరందుకున్న వరి నాట్లు
- ఇప్పటికే సగానికి పైగా పూర్తి
- కూలీలు దొరక్క రైతన్న ఇక్కట్లు
- వెదజల్లే పద్ధతి మేలంటున్న అధికారులు

వనపర్తి మండలంలో 13,500 ఎకరాలు	
పెబ్బేరు 16,780 ఎకరాలు	శ్రీ రంగాపురం 8,665 ఎకరాలు

వనపర్తి రూరల్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువులు కుంటలు నిండుకుండల్లా మారాయి. వాగులు, వంకలు పొంగి పొర్లుతుండడంతో భూగర్భ జలమట్టాలు పెరిగి రైతులు వరి నాట్లు వేయడంలో నిమగ్నమయ్యారు. చెరువులు కూడా నిండడం, కాల్వలు నిండుగా పోతుండడంతో ఆయకట్టే ఆధారంగా చేసుకొని సాగుచేస్తున్న అన్నదాతలు మురిసిపోతున్నారు. చెరువులు, కుంటలు, జూరాల కాల్వల కింద ఆయకట్టు ఆధారంగా చేసుకొని సాగుచేస్తున్న వరి నాట్లు మండలంలో జోరందుకున్నాయి. ఈ వానకాలం వనపర్తి మండలంలో మొత్తం 13వేల అంచనా వేయగా, 3 వేల ఎకరాలు నాటారు. పెబ్బేరు మండలంలో 16,780 ఎకరాలు అంచనా ఉండగా 12 వేలు నాట్లు వేశారు. శ్రీరంగాపురం మండలంలో 8,665 అంచనా ఉండగా 3,620 నాట్లు వేశారు. మిగిలిన వరి నాట్లు 20రోజుల్లో పూర్తవుతాయని ఆయా మండల వ్యవసాయ అధికారులు తెలిపారు. మండలంలో ఒకేసారి వరి నాట్లు వేస్తుండడంతో నాట్లకు సరిపడా కూలీలు దొరకడం లేదు. కూలీల కొరత ఏర్పడడంతో పొరుగు మండలాల నుంచి ట్రాక్టర్లతో, ఆటోలతో కూలీలను తీసుకొస్తున్నారు. కూలీలకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి గతంతో పోలిస్తే కూలీలకు డిమాండ్ పెరగడంతో రేట్లు అమాంతంగా పెరిగిపోయాయి. నాట్లు వేసేవారికి గతంలో రోజు రూ.400 నుంచి 500 వరకు ఉండేది, ఇప్పుడు రూ.600 నుంచి 700 వరకు పెరిగింది. ఎకరాకు నారు అందించే పురుషుడికి రూ.1000, వరాల అంచులకు రూ.1500, గొరుకు రూ.2,500, ట్రాక్టర్‌కు రూ.6వేలు, నాటుకు రూ.5వేలు, ఎరువులకు రూ.2,500, విత్తనాలకు రూ.2వేలు ఖర్చవుతోంది. దీంతో రైతన్నలకు ఆర్థికంగా పెనుభారంగా మారింది.

సబ్సిడీపై ఎరువులు ఇవ్వాలి

నేను స్వంత పొలం 4 ఎకరాలు వరకు వరి నాటుతున్నాను. పెట్టుబడి ఖర్చులు, కూలీలరేట్లు, మందుల సంచుల ధరలు బాగా పెరిగిపోయాయి. కూలీలు దొరకడం లేదు. రెండెకరాలు వెదజల్లే పద్ధతిలో 2 ఎకరాలు నాట్లు వేశారు. ఇప్పటికీ వరినాట్లు అయిపోయింది. ఇతర ఖర్చులు అన్ని కలిపి ఆర్థికంగా భారంగా మారింది. ప్రభుత్వం సబ్సిడీపై ఎరువులు అందజేయాలి. –గొల్ల వెంకటయ్య, రైతు సూగూరు

ఆధునిక వ్యవసాయమే మేలు

రైతులు సాంప్రదాయ వ్యవసాయానికి స్వస్తి పలికి ఆధునిక వ్యవసాయంపై దృష్టి పెట్టాలి. నాట్లు వేసే విధానానికి బదులుగా వెదజల్లే విధానం ద్వారా కూలీల ఖర్చు తగ్గడంతో పాటు పంట దిగుబడి సైతం పెరుగుతుంది. రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వడానికి మా సిబ్బంది అందుబాటులో ఉన్నారు. వారి సేవలను వినియోగించుకోవాలి. – షేక్‌మున్నా, మండల వ్యవసాయ అధికారారి, పెబ్బేరు

విద్యుత్ సమస్యలు మూడురోజుల్లో పరిష్కరిస్తాం


డీఈకి వినతిపత్రం అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సాక్షి ఎఫెక్ట్..

గోపాల్‌పేట: సోమవారం 'సాక్షి' పత్రికలో ప్రచురితమైన ''విద్యుత్ సమస్య తీర్చండి'' అనే కథనానికి విద్యుత్‌శాఖ డీఈ శ్రీనివాసులు స్పందించారు. సోమవారం చెన్నారం గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు ధర్నా చేస్తున్నారనే విషయం తెలుసుకున్న ఆయన చెన్నారం గ్రామానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామంలో సబ్‌స్టేషన్ ఉండికూడా గత వారం రోజులుగా కరెంటు సమస్య తలెత్తుతుందని గ్రామస్తులు డీఈకి వివరించగా, రెండు మూడు రోజుల్లో సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా గ్రామంలో కరెంటు బిల్లుతక్కువ వచ్చేందుకు మీటరు మార్చుకోవాలని చెప్పి డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై డీఈ దృష్టికి తీసుకువెళ్లారు. వసూలుచేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుంటామని చెప్పడంతో బీఆర్‌ఎస్ నాయకులు ధర్నా విరమించారు. మాజీ ఎంపీటీసీ రాజు, మాజీసర్పంచ రమేష్‌యాదవ్, మహ్మద్ సత్తార్, వినోద్, మద్దిలేటి, మల్లయ్య పాల్గొన్నారు.

బాధితుడికి ఎల్‌ఓసీ అందజేత


ఎల్‌ఓసీని చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి రూరల్: పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి గ్రామానికి చెందిన ఆవుల సురేష్ శస్త్ర చికిత్సకోసం సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన నాయకులు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి మంజూరైన రూ.1.50లక్షలు ఎల్‌ఓసీ కాపీని సోమవారం హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారుడికి అందజేశారు.

కనీస వేతనం కోసం పోరాటం తప్పదు

అమరచింత: కనీస వేతనాలు ఇవ్వకుంటే నిరసనలు తప్పవని టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు అన్నారు. మండలంలో కేజీబీవీ పాఠశాలలో కాంట్రాక్ట్ వర్కర్స్‌ను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కనీస వేతనం నెలకు రూ.26వేల ఇవ్వడమే కాకుండా ఒప్పందం కార్మికులకు రెగ్యులర్ చేయాలన్నారు. దశాబ్దాలుగా కేజీబీవీ వర్కర్స్ శ్రమదోపిడికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. ఏ విధమైన జీవోలను నాన్ టీచింగ్ సిబ్బందికి అమలు కావడం లేదన్నారు. కార్యక్రమంలో అనురాధ, శోభ, నందిని, చంద్రకళ, అంజనమ్మ, తాహేరా, విమల తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

వీపనగండ్ల: గ్రామాల్లోని ప్రజలు అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. సోమవారం పీహెచ్‌సీలో వైద్యసిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, అయూష్ డాక్టర్లు హేమవర్ధన్ పాల్గొన్నారు.

అధికార పార్టీ దాడులు ఆపకపోతే ప్రతిదాడులు


మాట్లాడుతున్న మాజీఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

చిన్నంబావి: మండలంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న దాడులు ఆపకపోతే ప్రతిదాడులు తప్పవని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మండలంలోని లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డి హత్య జరిగి ఏడాది గడుస్తున్న నిందితులను పట్టుకోవడంలో పోలీసులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ మహిళ ప్రజాప్రతినిధులు అని గౌరవం ఇవ్వకుండా స్థానిక ఎస్‌ఐ, అధికారులు దురుసుగా ప్రవర్తించడం కరెక్ట్ కాదన్నారు. దశాబ్దాలుగా శ్రీశైలం నిర్వాసితులకు న్యాయం కావాలని పోరాటం చేస్తున్న వారికి న్యాయం జరగడం లేదన్నారు. స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి అభ్యర్థుల విజయంకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రంగినేని అభిలాష్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కేందుకు దొంగమాటలు చెప్పి ఇప్పుడు ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలేసిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ జెడ్పీటీసీ వెంకట్రమణమ్మ, గోవిందు శ్రీధర్‌రెడ్డి, ఈదన్నయాదవ్, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు

మదనాపురం: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులలో పాఠశాలలో సోమవారం డాక్టర్ భవాని ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. జ్వర సంబంధిత లక్షణాలున్న విద్యార్థులందరికీ వైద్యపరీక్షలు చేసి గుర్తించారు. 20 మంది రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో డా.శివలీల,, హెల్త్‌అసిస్టెంట్ సురేష్, నర్మద, డా ఆనంద్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఖిల్లాఘనపురం: సైబర్‌నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జె.నరేష్ అన్నారు. సోమవారం మండలంలోని సోలీపురం గ్రామంలో నిర్వహించిన వారాంతపు సంత సందర్భంగా ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల మీ ఫోన్లకు మాయమాటలు చెప్పి డబ్బులను దొచుకుంటున్నారని చెప్పారు. అదేవిధంగా ఏటీఎంల దగ్గర ఏడీఎం పిన్ నెంబర్ చెప్పడం, కార్డు ఇవ్వడం చేయరాదన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆటస్థలం లేక ఇబ్బందులు

మదనాపురం: మండలంలోని అజ్జకొల్లు గ్రామానికి చెందిన యువకులు సోమవారం కలెక్టర్ ఆదర్శ్ సురభిని కలిసి గ్రామంలో ఆటస్థలం ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. వినతిలో రుద్రాచారి, వాకిటి రమేశ్, అశోక్‌గౌడ్, పి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కోచింగ్ సెంటర్‌కు షోకాజ్ నోటీసులు


నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

వనపర్తిటౌన్: నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న జ్ఞాన సరస్వతి కోచింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలని సోమవారం విద్యార్థి సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి పవన్‌కుమార్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివనాయక్ మాట్లాడారు. కోచింగ్ సెంటర్‌లో విద్యార్థులకు వసతులు కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోచింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో ఎంఈఓ మద్దిలేటి కోచింగ్‌సెంటర్‌ను సందర్శించి అనుమతులపై ఆరా తీశారు. అనంతరం యాజమాన్యంపై షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నిరసనలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, మహేష్, ప్రవీణ్, పీడీఎస్‌యూ నాయకులు అనిల్, స్వామి, రాఘవేంద్ర, యశ్వంత్ బంజారా గిరిజన సంఘం నాయకులు శివ, చరణ్, రాము, వినోద్ పాల్గొన్నారు.

మాంసాహారంతో అనారోగ్యం



వనపర్తి రూరల్: మాంసాహారంతో అనారోగ్యాలకు గురవుతారని పిరమిడ్ సొసైటీస్ పట్టణ అధ్యక్షుడు ఓమేష్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని చిట్యాల గ్రామంలో పిరమిడ్ సొసైటీస్ ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ శాఖాహార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ.. మాంసాహారం వల్ల కలిగే నష్టాలను వివరించారు. చిన్న వయస్సులోనే బీపీ, షుగర్, ఆస్తమా, క్యాన్సర్, గుండెపోటు, మోకాళ్ల నొప్పులకు గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్ గుండం శైలజ, జైపాల్‌రెడ్డి, కమలమ్మ, ఉపేందర్ రెడ్డి, వసంత, తిరుపతమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

పాన్‌గల్: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంఈఓ శ్రీనివాసులు అన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఎంఈఓ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

30ఏళ్ల పైబడిన వారు వైద్య పరీక్షలు చేయించుకోవాలి

పాన్‌గల్: 30 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ సహకరించి పరీక్షలు చేయించుకోవాలని ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ వైద్యుడు మైథిలి అన్నారు. ఎన్‌సీడీ స్క్రీనింగ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని అన్నారం గ్రామంలో జాతీయ అసంక్రమిత వ్యాధుల గుర్తింపులో భాగంగా హైపర్‌టెన్షన్, డయాబెటిస్, ఓరల్‌క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ పాలియేటివ్ కేర్‌స్క్రీనింగ్, జిరియాట్రిక్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది రేవతి, నాగేశ్వరి, సరళ, శైలాజ, రాంచందర్, సతీష్, మదన్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



చిన్నంబావి: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల కమిటీ పిలుపుమేరకు టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ అధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాసులుకు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి శివశంకర్, బాలరాజు, యాదయ్య, నాగయ్య, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అందుబాటులో ఉండాలి

మదనాపురం: తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు ప్రజలకు సరైన సమయంలో అందుబాటులో ఉండేవిధంగా చూడాలని సోమవారం బీసీ రాజకీయ జేఏసీ మండల కన్వీనర్ మహేందర్ తహసీల్దార్ మోహన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రజలకు అధికారులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

ఆలయాల్లో నాగులచవితి పూజలు



వీపనగండ్ల: మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో నాగులచవితి పురస్కరించుకొని సోమవారం నూతన దంపతులు, మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగదేవతలకు మహిళలు పాలు, నువ్వుల ముద్దలతో నైవేద్యాలు సమర్పించారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ..

- 18 గ్రాముల బంగారం అపహరణ

వనపర్తి రూరల్: తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రూరల్ ఎస్‌ఐ జలంధర్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం.. జిల్లా కేంద్రంలో భగీరథ కాలనీలోని ఈద విజయభాస్కర్ ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 25న హైదరాబాద్‌కు వెళ్లారు. వారు తిరిగి సోమవారం మధ్యాహ్నం వనపర్తికి తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులగొట్టి ఉండడంతో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారని గుర్తించారు. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బీరువా తలుపులు తెరుచుకొని ఉండడం గమనించారు. బీరువాలో దాచుకున్న 18 గ్రాముల బంగారం వస్తువులు కనిపించడం లేదని బాధితుడు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఆరుగురిపై కేసు నమోదు

పాన్‌గల్: భూ వివాదంలో ఘర్షణ పడిన సంఘటనపై సోమవారం ఆరుగురిపై కేసు నమోదైనట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపారు. హెచ్‌సీ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తెల్లరాళ్లపల్లితండాకు చెందిన ముడావత్ బాలానాయక్ ముగ్గురు సోదరులకు భూమి పంపకంలో ఘర్షణలు కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో ఈనెల 27వ తేదీన ముడావత్ బాల్యానాయక్, భార్య సాలి ఇంటి అవరణలో కూర్చొని ఉండగా భూమి పంపకం విషయంలో ఉన్న కక్ష్యలను మనుసులో పెట్టుకొని సోదరుడు తులషా, భార్య బొజ్జి, కూతురు జానీ, తల్లి సీతమ్మ నల్గురు కలిసి రాయితో, కట్టెతో దాడి చేసి గాయపర్చారు. సోమవారం రోజు ఉదయం కూడా ఇంట్లో నిద్రిస్తుండగా ఇంట్లోకి సోదరుడి కుమారుడు రాంలాల్, అల్లుడు క్రిష్ణ ప్రవేశించి చంపేస్తాం అని బెదిరిస్తూ దాడిచేశారన్నారు. దాడిచేసి చంపేస్తామని బెదిరించిన తులషా, బొజ్జి, జానీ, సీతమ్మ, రాంలాల్, క్రిష్ణలపై చటా రీత్యా తగు చర్యలు తీసుకోవాలని బాల్యానాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

నిబంధనల మేరకు పనులు చేపట్టాలి


భూమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

పాన్‌గల్: విద్యుత్‌లైన్ పనులు కాంట్రాక్టర్ నిబంధనల మేరకు పనులు చేపట్టాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్‌సాగర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కోదండరాంరెడ్డి బావి నుంచి ఖిల్లా గట్టుపై ఆషూర్‌సాబ్ దర్గా వరకు నిర్మించే నూతన 11 కేవీ విద్యుత్ లైన్ నిర్మాణానికి సోమవారం కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్‌సాగర్ మాట్లాడుతూ.. దాదాపుగా 3 కిలోమీటర్ల వరకు నిర్మించే విద్యుత్ లైన్ నిర్మాణానికి రూ.22.50లక్షల నిధులు ఖర్చు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నాణ్యవంతంగా పనులు చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్‌నాయుడు, రవికుమార్, మధుసూదన్‌రెడ్డి, రాముయాదవ్, బ్రహ్మయ్య, నరేందర్‌గౌడ్, ఇలియాస్, ఏఈ చంద్రకుమార్‌రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

పాన్‌గల్: అర్హులైన ప్రతి పేద లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్‌సాగర్ అన్నారు. సోమవారం మండలంలోని అన్నారంతండాలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల స్థలాల వద్ద మార్కింగ్ ఇచ్చి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండాకు మొత్తం 11 ఇళ్లు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రవికుమార్, వెంకటేశ్‌నాయుడు, మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ గోవింద్ రావు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం త్వరగా ప్రారంభించాలి


ఇళ్లకు పూజ చేస్తున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

వనపర్తి రూరల్: పెబ్బేరు మున్సిపాలిటీలోని చెలిమిల్ల గ్రామంలో సోమవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులతో కలిసి ఇంటి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు సొంతింటి కల సహకారం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యుగేంధర్‌రెడ్డి, రాములు, రణధీర్‌రెడ్డి, డి.మన్యం, రాజాగౌడ్, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

30న మందకృష్ణ రాక


మాట్లాడుతున్న ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు జంగయ్య

అమరచింత: ఈ నెల 30న ఆత్మకూర్ పట్టణానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ రానున్నారని జిల్లా అధ్యక్షుడు జంగయ్య తెలిపారు. మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 30న ఆత్మకూర్ పట్టణంలో బాబు జగ్జీవన్‌రాం విగ్రహావిష్కరణలో ఆయన పాల్గొంటారని వెల్లడించారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అరుణ్‌కుమార్, శ్యాం, ప్రకాశం, ప్రేమ్, లచ్చన్న, రఘు, శేఖర్, సైమన్, రవి పాల్గొన్నారు.

పాతబస్టాండ్‌లో బస్సులు ఆపాలి..

వనపర్తిటౌన్: వీపనగండ్ల మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో బస్సులు ఆపాలని ఏఐవైఎఫ్ యువజన జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్ సోమవారం జిల్లా కేంద్రంలోని డిపోలో మేనేజర్ వేణుగోపాల్‌కు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. 40 ఏళ్లుగా ఉన్న పాతబస్టాండ్‌లో బస్సులు ఆపేందుకు చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్‌ను కోరారు. స్పందించిన డిపో మేనేజర్ వేణుగోపాల్ సమస్యపై ఆరా తీసి పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందు, ఎత్తం విష్ణు, పల్లవి, రాజేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పఠన నైపుణ్యం పెంపొందించాలి


మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీనివాసులు

పాన్‌గల్: విద్యార్థులల్లో పఠన నైపుణ్యం పెంపొందించాలని ఎంఈఓ శ్రీనివాసులు హెచ్‌ఎంలకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. ప్రతి రోజూ తరగతి గదిలో ఎఫ్‌ఆర్‌ఎస్ హాజరు నమోదు చేయాలని, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో బేస్‌లైన్ టెస్ట్, మూల్యాంకనం అధారంగా విద్యార్థులను గ్రూపులుగా విభజించి సీ గ్రూప్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో జీహెచ్‌ఎంలు ఆనంద్, కృష్ణ, జమీల్ మునావర్, విజయ్, నాగయ్యగౌడ్, హెచ్‌ఎంలు, సీఆర్పీ సిబ్బంది పాల్గొన్నారు.

యూరియా కొరత సృష్టిస్తే చర్యలు


ఖిల్లాఘనపురంలో స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఏఓ, ఎస్‌ఐ

ఖిల్లాఘనపురం: మండలంలో యూరియా కొరత సృష్టిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఎస్సై జె.నరేష్, మండల వ్యవసాయ అధికారి మల్లయ్య అన్నారు. సోమవారం వారు మండలంలోని ఎరువులు, పురుగుల మందుల దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎరువులు, స్టాక్ రిజిస్టర్లలో నమోదు వివరాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌ఐ తిర్పతయ్య, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

వీపనగండ్ల: రైతులకు ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందులను విక్రయించే సమయంలో రశీదులు తప్పనిసరిగా ఇవ్వాలని పాన్‌గల్ ఏడీఏ తిప్పేస్వామి అన్నారు. సోమవారం కల్వరాల్ల గ్రామంలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు.

యూరియా పంపిణీకి పర్యవేక్షణ కమిటీలు

వీపనగండ్ల: రైతులకు సరిపడా యూరియాను అందించేందుకు ఉన్నతాధికారుల ఆదేశానుసారం సరఫరా పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసుకొని సోమవారం పలువురి ఎరువుల దుకాణాలను తనిఖీ చేసినట్లు డీటీ తహసీల్దార్ కృష్ణమూర్తి, మండల వ్యవసాయ అధికారి దాకేశ్వర్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్టర్లలో వివరాలు తనిఖీ చేశారు.

మదనాపురంలో

మదనాపురం: మండలం కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో సోమవారం అధికారుల బృందం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిల్వలు అందుబాటులో ఉన్న వాటిని పరిశీలించారు. అనంతరం అధికారులు యాజమానులకు పలు సూచనలు చేశారు. తనిఖీలో ఏవో గాయత్రి, సబ్‌ఇన్‌స్పెక్టర్ శేఖర్‌రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

తప్పనిసరిగా రికార్డులు ఉండాలి

గోపాల్‌పేట: ఫర్టిలైజర్ దుకాణాల్లో రికార్డులు తప్పనిసరిగా ఉండాలని ఏవో కరుణశ్రీ అన్నారు. సోమవారం ఆమె స్థానిక ఎస్సై నవీన్‌కుమార్‌తో కలిసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మనగ్రోమోర్, శ్రీసాయి ఫర్టిలైజర్స్, లక్ష్మీనరసింహ్మ ట్రేడర్స్ దుకాణాలను తనిఖీ చేశారుకార్యక్రమంలో సీఈఓ రాంమ్మోహన్, ఏఈఓ పాల్గొన్నారు.

వనపర్తి రూరల్: ఫర్టిలైజర్ దుకాణాల్లో నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని అధికారులు అన్నారు. సోమవారం వనపర్తి, శ్రీరంగాపురం, పెబ్బేరు మండలాల్లో పీఏసీ ఫర్టిలైజర్ గోదాంలో యూరియా నిల్వలను, ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారులు కురుమయ్య, షేక్‌మున్నా, హైమావతి, తహసీల్దార్లు రమేశ్‌రెడ్డి, మురళీగౌడ్, డీటీ అనురాధ, ఎస్‌ఐలు శశి, యుగేంధర్‌రెడ్డి, రామకృష్ణ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్టాక్ వివరాలు సమాచార బోర్డులో ఉంచాలని వారికి సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు పురుగు మందులు విక్రయిస్తే కఠినచర్యలు తప్పని వారికి సూచించారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఖిల్లాఘనపురం: పదో తరగతిలో 100 శాతం ఫలితాలు సాధించాలంటే ఉపాధ్యాయులు విద్యార్థులను ఇప్పటినుంచే సిద్ధం చేయాలని ఎంఈఓ జయశంకర్ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని మామిడిమాడ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ఫలితాలు సాధించాలంటే ప్రణాళికతో చదవాలన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ హెచ్‌ఎం చెన్నప్ప, ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధులపై జాగ్రత్తగా ఉండండి

వనపర్తిటౌన్: వనపర్తి మున్సిపాలిటీలో 100 రోజుల కార్యాచరణ కొనసాగుతుంది. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయా 100రోజుల ప్రణాళిక నిర్వహించారు. ఈ సందర్భంగా తడి, పొడి వ్యర్థాల విభజన మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. పలు షాపుల్లో ప్లాస్టిక్ దొరకడంతో మొత్తం రూ.5,500 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర్‌రెడ్డి, డీఎంసీ బాలరాజు, సాయికృష్ణ, నితీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.